# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 12.04.2025 | 24 క్యారెట్లు 89,479.00 | కిలో వెండి 1,07,778.00 | 37 °C | సంపుటి:3 | సంచిక:161

www.vishalabharati.com


## నా రెండో పెళ్లిపై మీ ఇంట్రస్ట్ ఏంటి..?

- నెటిజన్లకు రేణు దేశాయ్ కౌంటర్
- ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ వైరల్
- రెండో పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన నటి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సినీ నటి రేణు దేశాయ్ తన రెండో పెళ్లిపై వస్తున్న పుకార్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె తన అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఇన్ స్టాగ్రాం స్టోరీలో పోస్ట్ పెట్టారు. మీడియా జనాలకి సమాజంలో నెలకొన్న సమస్యల కంటే తన రెండో పెళ్లి టాపిక్‌పై ఆసక్తి ఎక్కువగా

..మిగతా 2 లో

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ) భూముల వివాదం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. హెచ్‌సీయూ భూముల్లో పర్యావరణ విధ్వంసమే కాదు.. రూ. 10 వేల కోట్ల బడా ఆర్థిక మోసం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక సీఎం రేవంత్‌కు ఓ బీజేపీ ఎంపీ అండదండలందించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయమై కేటీఆర్ శుక్రవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.

# హెచ్‌సీయూ భూముల వెనుక రూ.10వేల కోట్ల దోపిడీ

- స్కామ్‌లో ఓ బీజేపీ ఎంపీ పాత్ర
- 400 ఎకరాలు అసలు సర్కారువే కావు
- వర్సిటీ భూములను ఎలా తాకట్టుపెట్టారు
- బ్యాంకు గుడ్డిగా రూ.10 వేల కోట్లిచ్చింది
- తతంగం నడిపిందంతా సీఎం, ఎంపీనే
- రూ.170 కోట్ల లంచం కూడా ముట్టింది
- త్వరలో ఎంపీ పేరు బయటపెడతా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఈ భూ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే అని అన్నారు. భూ యాజమాన్య హక్కు ఎవరిదో తెలుసుకోకుండానే పది వేల కోట్ల లోన్ ఇచ్చిన ఐసీఐసీఐ బ్యాంకు తన క్రెడిబిలిటీని కోల్పోయిందన్నారు. త్వరలోనే ఆ బ్యాంక్ కుప్పకూలడం ఖాయం. ఈ స్కాంపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. ప్రధాని మోడీ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3d మంత్రతో రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో




### బిల్లీరావ్‌తో కేటీఆర్ రూ.5,200 కోట్ల డీల్..

- కమీషన్ మిస్సయిందనే కడుపు మంట
- పదేళ్లలో బీఆర్ఎస్ 10వేల ఎకరాలు అమ్మింది
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ ఫ్యామిలీ
- లోన్ కోసం కన్సల్టెన్సీకి రూ.175 కోట్ల వైట్ మనీ ఇచ్చాం
- ఇందులో కుంభకోణం ఏముంది
- దమ్ముంటే దీనిపై బహిరంగ చర్చకు రావాలి
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2 లో



## బనకచర్లను బంద్‌చెయ్యాలె..

- తక్షణమే ఏపీని నిలువరించాలి
- జలహారతి కార్పొరేషన్ జీవోను రద్దు చేయండి
- జీబీ లింక్‌పై ముందుకు వెళ్లకుండా అడ్డుకోండి
- కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీకి తెలంగాణ లేఖ

2 లో

# అమెరికా, చైనా మధ్య టారిఫ్ వార్



- అమెరికాపై తగ్గేదేలే అంటున్న చైనా
- ఆ దేశ వస్తువులపై 125 శాతం సుంకాలు
- చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటన
- డ్రాగన్ వస్తువులపై 145 శాతం పన్ను
- ఇటీవల భారీగా పెంచేసిన ట్రంప్

*అమెరికా ప్రారంభించిన ట్రేడ్ వార్ మరింత తీవ్రమవుతోంది. చైనా ఉత్పత్తులపై అమెరికా విధించిన అధిక సుంకాలకు ప్రతీకారంగా చైనా కూడా అమెరికా వస్తువులపై అదనపు సుంకాలను విధించింది. ఈ వాణిజ్య యుద్ధం ఏ స్థాయికి వెళ్తుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి*

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

అమెరికా ప్రారంభించిన ట్రేడ్ వార్ మరింత తీవ్రమవుతోంది. చైనా ఉత్పత్తులపై అమెరికా విధించిన అధిక సుంకాలకు ప్రతీకారంగా చైనా కూడా అమెరికా వస్తువులపై అదనపు సుంకాలను విధించింది. ఈ వాణిజ్య యుద్ధం ఏ స్థాయికి వెళ్తుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా వస్తువులపై అదనపు సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచినట్లు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. చైనాపై అమెరికా అసాధారణంగా అధిక సుంకాలు విధించడం అంతర్జాతీయ, ఆర్థిక వాణిజ్య నిబంధనలు, ప్రాథమిక ఆర్థిక చట్టాలు,

..మిగతా 2 లో

## కేటీఆర్.. ఆ ఎంపీ ఎవరో చెప్పు

- దమ్ముంటే పేరు బయటపెట్టాలి
- అంతా తెలిస్తే దాచడం ఎందుకు..?
- హెచ్‌సీయూ భూములపై ఎంక్వైరీ జరగాలి
- రాష్ట్రంలో అబద్ధాల, అసత్యాల పాలన
- ప్రజల దృష్టి మరల్చడానికే ఈ డ్రామాలు
- గజ దొంగల్లా కేసీఆర్, రేవంత్
- పవన్‌పై మాట్లాడే అర్హత కవితకు లేదు
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాట్ కామెంట్స్ చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ ఎవరో పేరు చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంలో ఉంటి అవినీతికి సంబంధించిన విషయాలు తెలిసి కూడా పేర్లు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఇవాళ హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి చేసి

..మిగతా 2 లో




## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ..

- ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష
- కేంద్రం నుంచి అనుమతులు రావాలన్న అధికారులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంతా చేపడుతోన్న ఫ్యూచర్ సిటీ వరకు హైదరాబాద్ మెట్రో సేవలను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన

..మిగతా 2 లో



### 14 X 14 అడుగుల సెల్..
## 24 గంటల నిఘా

- ఎన్ఐఏ కస్టడీలో తహవ్వుర్ రాణా
- ఆహారం, తాగునీరు, వైద్యం అన్నీ అక్కడికే
- కీలక విషయాలు రాబట్టేందుకు ఏర్పాట్లు

2 లో

# చెన్నై ఖేల్ ఖతం

- చెపాక్ స్టేడియం వేదికగా చెత్త రికార్డు
- 20 ఓవర్లలో 103 పరుగులు నమోదు
- వరుసగా మరోసారి ఓటమి
- ఆడిన 5 మ్యాచ్‌లలో ఒక్కటే గెలుపు
- 10 ఓవర్లలోనే టార్గెట్ ఛేజ్ చేసిన కేకేఆర్



విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

కోల్‌కత్తా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో కేకేఆర్ ఘన విజయం సాధించింది. 10.1 ఓవర్లలో 104 పరుగుల లక్ష్యాన్ని కేకేఆర్ అలవోకగా దాటేసింది. రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 10.1 ఓవర్లలో 107 పరుగులు చేసి చెన్నై జట్టును చిత్తు చేసింది. కోల్ కత్తా జట్టుకు ఓపెనర్లు క్వింటన్ డి కాక్ (23), సునీల్ నరైన్ (44) శుభారంభాన్ని అందించారు. డి కాక్ 16 బంతుల్లో 23 పరుగులు, సునీల్ నరైన్ 18 బంతుల్లో 5 సిక్సులు, 2 ఫోర్లతో

..మిగతా 2 లో




## టీజీ టెట్–2025 షెడ్యూల్ వచ్చేసింది

- ఏప్రిల్ 15–30 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 15–30 వరకు పరీక్షలు
- జూన్ 9 నుంచి హాల్‌టికెట్ల డౌన్ లోడ్
- జులై 22న ఫలితాలు విడుదల

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TG TET 2025) షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 15 నుంచి

..మిగతా 4 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
12.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నా రెండో పెళ్లిపై మీ ఇంట్రస్ట్ ఏంటి..?

తరువాయి భాగం : ఉన్నట్టుందని మీడియాపై రేణు దేశాయ్ సెటైర్ విసిరారు. రీసెంట్‌గా తాను ఒక పాడ్‌కాస్ట్‌లో గంటకు పైగా మాట్లాడానని, ఈ సందర్భంలో కూడా తన రెండో పెళ్లిపై తెగ ఆసక్తి కనబర్చడం గమనించానని చెప్పారు. 44 ఏళ్ల మహిళ రెండో పెళ్లిపై పెట్టిన శ్రద్ధను మహిళల భద్రతపైన, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం పైన, వాతావరణంలో సంభవిస్తున్న విపరీతమైన మార్పుల పైన పెడితే మేలని రేణు దేశాయ్ తన ఇన్ స్టా స్టోరీలో సూచించారు. ఉత్తమ వ్యక్తిత్వంతో ఒక మనిషి ఎలా జీవించాలని, ఉత్తమ పౌరుడిగా ఎలా నడుచుకోవాలనే విషయాలను పాడ్‌కాస్ట్‌లో తాను వివరించానని, అది వదిలేసి తన రెండో పెళ్లిపై ఆసక్తి కనబర్చడం ఏంటని రేణు దేశాయ్ విస్తుపోయారు. తన పెళ్లి గురించి తాను ఇప్పటికే వందల సార్లు మాట్లాడానని, ఇది తన జీవితంపై, తన సన్నిహితుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రేణు దేశాయ్ తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల వెనుక రూ.10వేల కోట్ల దోపిడీ

తరువాయి భాగం

ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోందని విమర్శించారు.

కంచ గచ్చిబౌలి భూముల అమ్మకం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. 400 ఎకరాల ఈ భూముల వివాదంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో రేవంత్ ఈ స్కామ్ చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్‌రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. ఇందుకుగాను సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. 'అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. 400 ఎకరాల భూముల అమ్మకానికిగాను బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేజ్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అయాచిత లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతాను. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నామని.. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నామని కేటీఆర్ చెప్పారు.

అసలు 400 ఎకరాలకు టీజీఐఐసీ యజమాని కాదని.. తమది కాని భూమిని టీజీఐఐసీ తాకట్టు పెట్టిందన్నారు. మోసపూరితంగా భూమిని తాకట్టుపెట్టుకుని ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్‌లో ఉన్న భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ రిపోర్ట్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చింది' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బనకచర్లను బంద్‌చెయ్యాలె..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అనుమతులు లేకుండా, ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా చేపడుతున్న గోదావరిబనకచర్ల లింక్ ప్రాజెక్టును నిలుపుదల చేయించాలని ఫిర్యాదు చేసినా పట్టించుకోరా? అంటూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)పై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. తక్షణం ఆ ప్రాజెక్టు పనులను నిలుపుదల చేయించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మరోసారి రెండు రివర్ బోర్డులకు తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్ లేఖలు రాశారు. జీబీ లింక్ ప్రాజెక్టు పనులకు కావాల్సిన నిధుల సమీకరణకు ఏపీ సర్కారు ఇటీవల జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసిందని గుర్తుచేశారు. ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా ఏపీ ముందుకు పోతున్నదని, ఇకనైనా స్పందించి ఏపీని నిలువరించాలని డిమాండ్ చేశారు.

**మెంబర్ సెక్రటరీపై ఆరోపణలు నిగ్గుతేల్చాలి**

జీఆర్ఎంబీ మెంబర్ సెక్రటరీ అళగేషన్‌పై ఆర్థిక అవకతకవలు, ఉద్యోగుల వేధింపులకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై నిజానిజాలను నిగ్గుతేల్చాలని తెలంగాణ సర్కారు డిమాండ్ చేసింది. ఇటీవల నిర్వహించిన జీఆర్ఎంబీ సమావేశంలో అందుకు సంబంధించి కేఆర్ఎంబీ మెంబర్, ఇరు రాష్ట్రాల సీఈలతో త్రిసభ్య కమిటీని వేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్రిసభ్య కమిటీ విచారించాల్సిన అంశాలను తెలంగాణ సర్కారు తాజాగా సూచించింది. ఈ మేరకు లేఖ రాసింది.

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ..

తరువాయి భాగం

ప్రతిపాదనల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే దిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్‌మెంట్ వర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలన్నారు. హెచ్ఎండీఏ, ఎఫ్ఎస్‌డీఏ (ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ) సంయుక్తంగా ఈ మెట్రో రూట్ విస్తరణ బాధ్యత తీసుకోవాలన్నారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా మొత్తం 76.4 కిలోమీటర్ల విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**ఆర్ఆర్ఆర్ పనుల్లో వేగం పెంచాలి..**

రీజినల్ రింగ్ రోడ్డు పనులనూ వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు.

## చెన్నై ఖేల్ ఖతం

తరువాయి భాగం

44 పరుగులు చేసి చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించారు. ఆ తర్వాత కేకేఆర్ కెప్టెన్ రహానే 20 పరుగులు, రింకూ సింగ్ 15 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి 10.1 ఓవర్లకే టార్గెట్‌ను ఫినిష్ చేశారు. గౌతమ్ గంభీర్, నితీష్ రానా తర్వాత చెన్నై జట్టును చెపాక్ స్టేడియంలో ఓడించిన కేకేఆర్ కెప్టెన్‌గా రహానే నిలవడం విశేషం. 2025 ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటిదాకా అత్యంత ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న టీంగా చెన్నై అప్రతిష్టను మూటగట్టుకుంది. టాస్ గెలిచిన కోల్ కత్తా జట్టు బౌలింగ్ ఎంచుకోవడంతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది.

చెన్నై బ్యాటర్లు కేకేఆర్ బౌలింగ్ దెబ్బకు కకావికలమయ్యారు. పరుగులు పిండుకోవడం అటుంచితే వికెట్ నిలుపుకోవడానికి నానా తిప్పలు పడ్డారు. రచిన్ రవీంద్ర 4 పరుగులు, కాన్వే 12 పరుగులు, త్రిపాఠి 16 పరుగులు, విజయ్ శంకర్ 29, శివమ్ దూబె 31 (నాటౌట్), అశ్విన్ 1, జడేజా డకౌట్, దీపక్ హుడా డకౌట్, ధోనీ 1, నూర్ అహ్మద్ 1, అన్షుల్ కాంబోజ్ 3 పరుగులు.. ఇలా చెన్నై బ్యాటింగ్ అత్యంత పేలవంగా సాగింది. చెన్నై అభిమానులు ఈ అపజయంతో తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయారు. చెన్నై జట్టు ఈ ఓటమితో కలిపి మొత్తం 5 మ్యాచులు ఓడిపోయింది. ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్ మాత్రమే గెలిచింది. ఈ విజయంతో కోల్ కత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీఎల్ పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో నిలిచింది.

## సికింద్రాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ లో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

విశాలభారతి, హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలను శుక్రవారం సికింద్రాబాద్ కోర్టులో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో OBC లాయర్స్ JAC చైర్మన్ తలకొక్కుల రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు అంటరానితనం, కుల వివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు జ్యోతిబాపూలే పోరాటం చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు.

సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుర్రం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ



మహాత్మా జ్యోతిబా పూలే తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యకు కృషి చేశారని తెలిపారు మహిళా విద్యను ప్రోత్సహించడానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా తొలి బాలిక పాఠశాలలను ప్రారంభించారన్నారు జ్యోతిబాపూలే జీవిత చరిత్రను భావితరాలకు తెలియచేసే బాధ్యత మనందరి పై ఉందని ఈ సందర్భంగా కొనియాడారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అంటరానితనానికి పోరాడిన యోధుడు జ్యోతిబాపూలే అని అన్నారు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగులపల్లి జనార్ధన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జ్యోతిబాపూలే మార్గదర్శకంగా తీసుకొని ఆయన ఆశయాలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్లు చిట్టబోయిన బాల మల్లేష్ యాదవ్, నవీన్ రెడ్డి, కొమరయ్య, బాలు నాయక్, వెంకటరమణ, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా, చైనా మధ్య టారిఫ్‌వార్

తరువాయి భాగం

కామన్ సెన్స్‌ను తీవ్రంగా ఉల్లంఘిస్తుందని, ఇది పూర్తిగా ఏకపక్ష బెదిరింపు, బలవంతం అని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. "చైనా ప్రయోజనాలను గణనీయమైన రీతిలో ఉల్లంఘించడం కొనసాగించాలని అమెరికా పట్టుబడితే, చైనా దృఢంగా, కచ్చితంగా ప్రతిచర్యలు తీసుకుంటుంది. చివరి వరకు పోరాడుతుంది" అని చైనా స్పష్టం చేసింది. అమెరికాకు ఎగుమతి అయ్యే చైనా వస్తువులపై అమెరికా అదనపు సుంకాలు విధిస్తే చైనా ఉపేక్షించదని ఆ దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ దాడి ప్రపంచ మార్కెట్లపై ప్రకంపనలు సృష్టించిన నేపథ్యంలో.. 'ఏకపక్ష బెదిరింపులను' ప్రతిఘటించడంలో బీజింగ్‌తో చేతులు కలపాలని చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ యూరోపియన్ యూనియన్‌ను కోరారు. చైనా, యూరప్ దేశాలు తమ అంతర్జాతీయ బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. అమెరికా ఏకపక్ష బెదిరింపు పద్ధతులను ఉమ్మడిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

**చైనాపై 145 శాతం బాదుడు**

ఇటీవల డ్రాగన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మోత మోగించారు. ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా సుంకం 145 శాతంగా ఉంది. బుధవారానికి 125 శాతమని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనగా.. గురువారం నాటికి అవి 145 శాతానికి పెరిగినట్లు శ్వేతసౌధం తాజాగా ప్రకటించింది. ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించినట్లు పేర్కొంది. ఫలితంగా 125 శాతంగా ఉన్న టారిఫ్‌లు కాస్తా 145కు పెరిగినట్లు వెల్లడించింది. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. టక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినట్టయింది. అయితే సుంకాల నుంచి భారత్‌కు 90 రోజుల మినహాయింపు ఇచ్చింది అమెరికా.

## కేటీఆర్.. ఆ ఎంపీ ఎవరో చెప్పు

తరువాయి భాగం

ఆరోపణలు మాత్రం బీజేపీపై వేస్తున్నారని మండిపడ్డారు. ఐసీఐసీఐ నుంచి రుణాలు తీసుకుంటే ముందు ఆ బ్యాంక్‌పై విచారణ జరగాలన్నారు. ఇదివరకే హెచ్‌సీయూకు ఇచ్చిన భూములపై అప్పు ఎలా తెస్తారని నిలదీశారు. ఈ విషయంలో కచ్చితంగా విచారణ జరగాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ పేరున చేస్తే ఈ అంశం ముగిసిపోతుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ ఆ పని చేయలేదని, హెచ్‌సీయూ భూములపై కేటీఆర్, కవితకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అసత్యాల, అబద్ధాల ప్రభుత్వం నడుస్తోందని అర్వింద్ విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని, పరిపాలన జీరో అని దుయ్యబట్టారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం లేదని, వాటిని నెరవేర్చాలన్న తపన కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రజల దృష్టిని డైవర్ట్ చేసేందుకు హైడ్రా, పుష్ప, కులగణన, హెచ్‌సీయూ మీద పడ్డారు తప్పితే హామీలను అమలు చేయాలనే ప్రయత్నం లేదని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులపై రేవంత్‌రెడ్డి మాట్లాడినంత మరెవరూ మాట్లాడలేదని, లక్షల కోట్ల అప్పు ఉందని తెలిసినా ఎందుకు అమలుకాని వాగ్దాలు ఇచ్చారని నిలదీశారు. ప్రగతిభవన్‌లో లంకెబిందెలు ఉండవని, ఫామ్‌హౌస్‌లో ఉంటాయని, దమ్ముంటే అక్కడికి పోవాలని సీఎంకు సవాల్ విసిరారు. నాలుగు పుస్తకాలు చదివినా మీకే ఇంత తెలివి ఉంటే 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లంకె బిందెలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే ఇప్పుడు రేవంత్‌రెడ్డి పక్కన ఉన్నారని అర్వింద్ ఆరోపించారు. కమీషన్లు మింగుడు తప్ప మంత్రులు ఏమి చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ తీరు ఇలా ఉంటే ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌లో పడుకుందని విమర్శించారు. ప్రజలు ఇంకా ఇబ్బందులు పడాలని.. అప్పుడు బయటకు వస్తానని కేసీఆర్ అనుకుంటున్నారని, కానీ ఇది దొర మనస్తత్వం అని అన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి గజదొంగ గంగన్న, రంగన్నలా తయారయ్యారని సెటైర్ వేశారు.

## బిల్లీరావ్‌తో కేటీఆర్ రూ.5,200 కోట్ల డీల్..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను ఐఎంజీ భరత్ అనే సంస్థకు, బిల్లీ రావ్ అనే వ్యక్తికి కట్టబెట్టారని పీసీసీ చీఫ్‌మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. వాటిని వెనక్కి తీసుకొచ్చింది దివంగత వైఎస్సార్.. ఆయనే కోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఆ తర్వాత పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ భూముల విషయాన్ని పట్టించుకోలేదని అన్నారు. అప్పుడు హెచ్‌సీయూ భూమి ఇదని కనిపించలేదా..? అని ప్రశ్నించారు. పదేండ్ల కాలంలో అదే ఐఎంజీ సంస్థతో 30% ముడుపులు మాట్లాడుకొన్నారని అన్నారు. ఇవాళ కేటీఆర్ మాట్లాడే రూ.5,200 కోట్లు ఆయనకు రావాల్సిన లంచమని ఆరోపించారు.

కేటీఆర్ దురదృష్టానికి తాము అధికారంలోకి వచ్చామని అన్నారు. ఇది ప్రభుత్వ భూమి అని, టీఎస్ఐఐసీకి రూ.75 కోట్లకు ఎకరం చొప్పున సర్కారు ఇచ్చిందని అన్నారు. వాటిని తనఖా పెట్టి ప్రభుత్వం ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ. 10 వేల కోట్ల రుణం తెచ్చిందని చెప్పారు. ఆ పది వేల కోట్లను రైతు రుణమాఫీకి, సన్న వడ్లకు ఇచ్చిన బోనస్ కు వినియోగించిందని క్లారిటీ ఇచ్చారు. ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి పోలేదని అన్నారు. రైతులు బాగుపడుతుంటే కేటీఆర్ కడుపునొప్పితోనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 175 కోట్ల అంశం లేవనెత్తారని అన్నారు.

లోన్లు కావాలంటే ప్రభుత్వం ఏదో ఒక ఏజెన్సీని ఆశ్రయించాలని, ఇది అన్ని ప్రభుత్వాలు చేసే పనే అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. లోన్ కోసం ట్రస్ట్ ఇన్వెస్ట్ మెంట్ కంపెనీకి బాధ్యతలు అప్పగించామని చెప్పారు. దానికి 175 కోట్ల రూపాయల వైట్ మనీని ఖాతాలోకి బదిలీ చేసిందని చెప్పారు. దీనికి ఇంకేదో కుంభకోణం జరిగిందని రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు ఇక్కడ భూములకు ధర లేదని చెబుతున్నారని, వాళ్ల హయాంలో కోకాపేటలో ఎకరం వంద కోట్లు అమ్ముకున్నారని ఆయన గుర్తుచేశారు. దీనిపై రియల్ ఎస్టేట్ కంపెనీల కన్నా అడ్వర్టైజ్ చేసుకున్న చరిత్ర బీఆర్ఎస్ సర్కారుదని అన్నారు.

కోకాపేట్‌లో వంద కోట్లకు ఎకరం పలికినప్పుడు.. ఇక్కడ వంద కోట్లకు ఎందుకు పలుకదని ప్రశ్నించారు. ప్రభుత్వ సంస్థకు తాము రూ. 75 కోట్లకు ఇచ్చామని చెప్పారు. తాము రుణంగా తీసుకున్న డబ్బును రైతుల కోసం ఖర్చు చేశామని వివరించారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు ఏమీ చెందలేదని అన్నారు. ఏఐ టెక్నాలజీ వినియోగించి జింకలు దుంకుతున్నట్టుగా నెమళ్లు పరిగెత్తుతున్నట్టుగా చిత్రీకరించారని అన్నారు.

## 14 X 14 అడుగుల సెల్..
## 24 గంటల నిఘా

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ముంబయి ఉగ్రదాడి కుట్రదారు తహవ్వుర్ రాణా ప్రస్తుతం జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. నిరంతర నిఘా ఏర్పాటు చేసి అతడి కదలికలను దర్యాప్తు సంస్థ అధికారులు గమనిస్తున్నారు. తమ జ్యుడిషియల్ కస్టడీలో అతడి నుంచి కీలక విషయాలు సేకరించనున్నారు. తహవ్వుర్ రాణా ఉన్న ఢిల్లీలోని సీజీఓ కాంప్లెక్స్ ప్రాంతమంతా కట్టుదిట్ట భద్రతలోకి వెళ్లిపోయింది. భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎందుకంటే ఆ కాంప్లెక్స్‌లోనే ఎన్ఐఏ భవనం ఉంది. దాని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న గదిలో ఇప్పుడు రాణాను ఉంచారు. 14 X 14 అడుగుల వైశాల్యంలో ఒక చిన్న గదిలో 24 గంటల నిఘా కోసం సీసీ కెమెరాలు అమర్చారు. ఆ గదిలో వివిధ అంచెల్లో డిజిటల్ సెక్యూరిటీ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. అతడు పడుకోవడానికి నేలపై బెడ్ వేశారు. ఆ రూమ్‌లోనే బాత్రూమ్ ఏర్పాటు ఉంది. ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్నీ ఆ గదికే వస్తాయని తెలుస్తోంది. అనుమతి లేకుండా ఎవరు లోపలికి వెళ్లడానికి లేదు. కేవలం 12 మంది ఎన్ఐఏ అధికారులకు మాత్రం అనుమతి ఇచ్చారు. ముంబయి ఉగ్రదాడి కేసులో నిందితుడిగా ఉన్న తహవ్వుర్ రాణాను భారత్ విజయవంతంగా అమెరికా నుంచి తీసుకురాగలిగింది. గురువారం అర్ధరాత్రి రాణాను ఎన్ఐఏ అధికారులు దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు ప్రత్యేక జడ్జి ఎదుట హాజరుపర్చారు. ఆ సమయంలో ఈ కేసుతో సంబంధం లేని వ్యక్తులందరినీ కోర్టు నుంచి బయటకు పంపేశారు. సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేందర్ మాన్ ఎన్ఐఏ తరఫున కోర్టులో వాదనలను వినిపించారు. రాణా తరఫున దిల్లీ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయవాది పీయూష్ సచ్‌దేవా వాదించారు. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు జడ్జి చందర్‌జీత్ సింగ్ వాదనలు విన్నారు. రాణాను 20 రోజుల పాటు తమ కస్టడీకి అనుమతించాలని ఎన్ఐఏ కోరగా.. 18 రోజుల కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. ప్రస్తుతం అధికారులు అతడిని ప్రశ్నిస్తున్నారు.



# ప్రవాసికి చుక్కానిలా హైదరాబాద్

**ప్రభావం చూపనున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మార్క్**

**సిటీ రియాల్టీకి కలిసి వచ్చేలా అమెరికా పరిస్థితులు**

**యూఎస్ సంక్షోభంతో పెట్టుబడులను ఆకర్షిస్తే సిటీ రియాలిటీకి ఊపు**

**అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ట్రంప్ సర్కారు ప్రభావంతో ఎన్నో దేశాలు ఆర్థికంగా కుదేలైతున్న క్రమంలో దేశాల ఆర్థిక వ్యవస్థలకు కీలకమైన పలు రంగాలు కుదేలవుతున్నాయి. ఈ క్రమంలో ప్రధానమైన రియల్ ఎస్టేట్ రంగంపై ఆయన విధానాలు ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా తెలుగు మూలాలు కలిగిన వారిపై, అదేవిధంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ రంగాన్ని ఒత్తిడి గురిచేస్తోంది. దేశంలో ప్రధాన ఐటీ కేంద్రాలలో ఒకటి ఉన్న హైదరాబాద్ నగరంలో ఎన్ఆర్ఐ పెట్టుబడులు, అమెరికా ఆర్థిక వ్యవస్థ పనితీరుపై ఆధారపడి ఉండటంతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కదలించేలా ట్రంప్ నిర్ణయాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే రియల్ ఎస్టేట్ రంగం ఎలా ప్రభావితం అవుతుంది, అమెరికా విధానాలు సిటీ రియాలిటికి ఎలాంటి అవకాశంగా మారుతుందనే విషయాలపై ఈ వారం విశాలభారతి రియల్ టాక్ ప్రత్యేక కథనం.**



**విశాలభారతి, హైదరాబాద్ :**

ఆర్థిక విధానాలు మరియు అమెరికా మార్కెట్ అస్థిరత దిగుమతులపై సుంకాలు, ఉద్యోగాల కోత వంటి ట్రంప్ ఆర్థిక విధానాలు అమెరికాలో ఆర్థిక అనిశ్చితికి కారణం అవుతున్నాయి. మొదటి టర్మ్ (20172021) విధించిన సుంకాలు, ఆయన రెండవ టర్మ్(2025)లో సహా ఆయన వాణిజ్య విధానాలతో అమెరికాను మాంద్యం వైపు అడుగులు పడేలా చేస్తున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే గోల్డ్‌మన్ సాచ్స్, జెపి మోర్గాన్ వంటి ఆర్థిక సంస్థలు అమెరికా ఆర్థిక మందగమనం గురించి హెచ్చరిస్తున్నాయి. అయితే ఇదీ అమెరికాలో స్థిరపడిన తెలుగువారిని కూడా ప్రభావితం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ ఎన్నారైలో చాలా మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. వీరంతా హైదరాబాద్‌లోని ప్రీమియం రియల్ ఎస్టేట్ మార్కెట్ కలిగిన గచ్చిబౌలి, కోకాపేట్, కొండాపూర్, ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాలలోని గేటెడ్ కమ్యూనిటీలలో భారీగా పెట్టుబడులు పెట్టేవారు. ఈ క్రమంలో యుఎస్ స్టాక్ మార్కెట్లు పడిపోతుండటం, ఆంక్షలు, ఉద్యోగ అభద్రతా వంటి అంశాలతో ఈ పెట్టుబడిదారులు ఇకపై మరింత జాగ్రత్త పడే అవకాశం ఉంది. దీంతో అమెరికాలో కొత్తగా పెట్టుబడులపై ఆసక్తి తగ్గిపోయే ప్రమాదం ఉంది. అదే గనుక జరిగితే హైదరాబాద్‌లోని హైఎండ్ రియల్ ఎస్టేట్ విభాగంలో పురోగతికి దారితీసే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



### ఐటీ రంగంపై ప్రభావం...

**ఇటీవల కాలంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌కు ఐటీ ఆధారిత రంగాలు ప్రభావితం చేశాయి. ముఖ్యంగా అంతర్జాతీయ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను ప్రారంభించడమే అందుకు నిదర్శనం. అయితే ఐటీ రంగం అమెరికా ఆధారిత సంస్థలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అయితే ట్రంప్ టారిఫ్ విధానాలు, సమాఖ్య ఖర్చుల కోతతో అమెరికా కార్పొరేట్ బడ్జెట్‌లను తగ్గించవచ్చు. దీంతో ఐటీ సెక్టార్‌లో కొత్త ప్రాజెక్టులు నెమ్మదించే అవకాశం ఉంది. యూఎస్‌లోని భారత టెక్కీలకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. ఈ క్రిటికల్ సమయంలో హైదరాబాద్ ఐటీ కంపెనీలు సందిగ్ధంలో పడే ప్రభావం ఉంటుంది. అదే గనుక జరిగితే చాలా మంది ఐటీ ఉద్యోగులు రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడుల కంటే కొంత కాలం ఎదురుచూసే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్ మార్కెట్ కోలుకోలేని సందర్భంలో కొత్త పెట్టుబడులు ఐటీ రంగం నుంచి వచ్చే అవకాశం కొంత తగ్గే అవకాశం ఉంటుంది. ఇప్పటికే వచ్చిన పలు అధ్యయనాలు కూడా హైదరాబాద్‌తో సహా ప్రధాన భారతీయ నగరాల్లో గృహాల అమ్మకాలు తగ్గాయని సూచిస్తున్నాయి.**

### జన్మత: పౌరసత్వం రద్దు...

రెండోసారి ట్రంప్ అధికారంలోకి రావడంతోనే పౌరసత్వంపై తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు కీలకంగా మారాయి. 5 మిలియన్ డాలర్లకు పౌరసత్వం, జన్మత: పౌరసత్వం హక్కు రద్దు చేయడంతో ఎన్నారైలను ఆందోళనకు గురి చేస్తోంది. అమెరికాలో పౌరులకు జన్మించిన పిల్లలకు మాత్రమే పౌరసత్వాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ విధానంతో హైదరాబాద్ నుండి వచ్చిన వారితో సహా అమెరికాయేతర నివాసితులలో భయాన్ని సృష్టించింది. దీంతో ప్రవాసీయులు స్వదేశాలకు తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఇన్నాళ్లు అమెరికాయే శాశ్వత నివాసం అనుకున్న వారంతా స్వదేశానికి తిరిగి వచ్చే క్రమంలో గ్లోబల్ సిటీకి ఎదుగుతున్న హైదరాబాద్ నగరంలో పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉంది. ఇదే గనుక జరిగితే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్ఆర్ఐల పెట్టుబడుల ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే హై ఎండ్, లగ్జరీ ఆస్తులను కొనుగోల ఎంక్వైరీలు పెరుగుతుందని తెలిసింది. ముఖ్యంగా ఐటీ హబ్‌లకు సమీపంలో ఉన్న హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తుండటంతో... ఈ ప్రాంతాలన్నీ ఎన్ఆర్ఐల పెట్టుబడులకు వేదికలుగా మారనున్నాయి.

### మెట్రో నగరాల్లో ట్రంప్ పెట్టుబడులు..

రెండోసారి అధికారం చేపట్టడంతోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ సంస్థ... వివిధ దేశాల్లోని మెట్రో నగరాల్లో విస్తరణపై దృష్టి సారించింది. అలా ట్రంప్ వ్యక్తిగత వ్యాపార సంస్థలన్నీ దేశంలోని బెంగుళూరు, ముంబై, పుణే, హైదరాబాద్, నోయిడా లాంటి ప్రాంతాలను ఎంపిక చేసుకుని ట్రంప్ భారత భాగస్వామి ట్రిబెకా డెవలపర్స్ ద్వారా ట్రంప్ టవర్స్‌ను విస్తరించే ప్రణాళికలను చేపట్టింది. ఇప్పటికే హైదరాబాద్ కేంద్రంగా మంజీరా గ్రూప్‌తో కలిసి 2022లో సేకరించిన 2.92 ఎకరాల భూమిలో మాధాపూర్‌లోని ఖానామెట్‌లో హైరైజ్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ టవర్లలో 4,000 నుంచి 6000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని 4BHK, 5BHK అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. చదరపు అడుగుకు దాదాపు ₹13,000 (యూనిట్‌కు సుమారు ₹5.5 కోట్లు) నుండి ప్రారంభమయ్యే ఈ భవనం



హైదరాబాద్‌లో అల్ట్రాలగ్జరీ ప్రాజెక్టుగా పేరుగాంచింది. ట్రంప్ బ్రాండ్ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రవేశంతో నగర స్థాయి అంతర్జాతీయంగా మరింత గుర్తింపును తీసుకువస్తోంది. ముఖ్యంగా హై నెట్ వర్త్ కలిగిన (HNIలు), NRIలను ఈ కంపెనీలు ఆకర్షించే అవకాశం ఉంటుంది.

### అందిపుచ్చుకుంటే పుష్కళమైన అవకాశాలు...

హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌పై ట్రంప్ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తుంది. ఒకవేళ మార్కెట్ తిరోగమనం వైపు అడుగులు వేస్తే గనుక దేశంలోని పలు మెట్రో నగరాల్లో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో హై ఎండ్, లగ్జరీ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుంది. అదే సమయంలో ఇన్నాళ్లు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో పెట్టుబడులపై ఆసక్తి చూపిన వారంతా భవిష్యత్తులో హైదరాబాద్ వైపు తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడితే... రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. యూఎస్ ఆర్థిక అస్థిరత, సుంకాలు, మాంద్యం భయాల కారణంగా ట్రంప్ మార్క్‌తో సంబంధం లేని మిడిల్ రేంజ్ ప్రాజెక్టులకు ఆదరణ వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రవాసీయుల పెట్టుబడులు ఎక్కువగా ఉండే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు మరింత డిమాండ్ వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ట్రంప్ టవర్స్ వంటి ప్రాజెక్టులు లగ్జరీ బూమ్‌కు అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇలాంటి సమయంలోనే ఎన్ఆర్ఐ పెట్టుబడులను ఆకట్టుకునేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలను అందిస్తే హైదరాబాద్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారనుంది.

## పల్టీలు కొట్టిన కారు... పరారైన డ్రైవర్



**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో ఐ 20 కారును వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఎర్టిగా ఢీ కొట్టడంతో కారు తలకిందులై రోడ్డు పక్కన బోల్తా పడింది. అదృష్టవశాత్తు ప్రయాణికులకు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన విరాల ప్రకారం ఎర్టిగా కారు డ్రైవర్ అతిగా మద్యం సేవించి, నిర్లక్ష్యంగా కారు నడిపి ప్రమాదానికి కారణమయ్యాడు. ప్రస్తుతం డ్రైవర్ పరారీలో ఉండగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వం

- **ఐకెపి కేంద్రం ప్రారంభించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.**

**సూర్యాపేట, విశాలభారతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల కాలంలో 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఐకెపి 1 కేంద్రాన్ని పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల కోసం పనిచేస్తుందని, గతంలో వైఎస్ రాజ శేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా వున్న కాలంలో రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి, ధాన్యం కొనుగోలులో దళారుల పాత్ర లేకుండా చేయడానికి ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక పొదుపు సంఘాల మహిళలకు కేంద్రాల నిర్వహణ భాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో రెండు, మూడు ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల్ కు రూ.2,320 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని కాబట్టి గ్రామ రైతులు ఐకెపి కేంద్రానికి తాము పండించిన ధాన్యాన్ని తేమ, మట్టిపెళ్లలు లేకుండా తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, మాజీ ఎంపిటిసి చింతా కేశవులు, సిసి సునీత, తండు శ్రీనివాస్, దాసరి నతాని, దయాకర్, దాసరి హేమలత, సూరారపు మంజుల, రైతులు పాల్గొన్నారు.






# ఓయూలో కాంట్రాక్టు అధ్యాపకుల ర్యాలీ

**విశాలభారతి,ఓయూ:**

తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ శుక్రవారం రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ నుండి పరిపాలనా భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డికి యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అందరు యూనివర్సిటీ పదవులకు రాజీనామా పత్రాలను సమర్పించి తమ నిరసనలు వ్యక్తపరిచారు. ప్రభుత్వానికి యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ని రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి యూనివర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే నిరవధిక సమ్మె ద్వారా యూనివర్సిటీ లలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పరిపాలన భవన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ధర్మతేజ,డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ వెంకటేష్, తిరుపతి,డాక్టర్ వినీత పండే, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్.డాక్టర్ రామలింగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ హరీష్, పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- **టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి.**
- **దాసాయిగూడెంలో మాదన్ హుస్సేన్ ఇంటిలో భోజనం చేసిన పటేల్ రమేష్ రెడ్డి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు దాసాయిగూడెంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీలో భాగంగా దాసాయిగూడెంలో మాదన్ హుస్సేన్ ఇంటిలో రేషన్ బియ్యంతో వండిన ఆహారాన్ని వారి ఇంటిలో భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు మేలు జరిగే విధంగా ఉన్నాయా..! అని వారి కుటుంబ సభ్యులను అడిగి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఒక పండగ వాతావరణంలో ఉన్నదని కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనువాస్ గుప్తా, ముదిరెడ్డి రమణారెడ్డి, కట్కూరి మమతా రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న నాయక్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్, యాట వెంకన్న, యాట ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుంది

- **ఎల్కతుర్తి మండల అబ్జర్వర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి.**
- **హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్**




**విశాలభారతి,ఎల్కతుర్తి:**

మండలంలోని దామెర గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంకు మండల అబ్జర్వర్. అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతిస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గొర్రె మహేందర్.దామెర గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాగూర్ రామ్ సింగ్ , మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి.మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం. మాజీ ఉప సర్పంచ్ గొర్రె కొమురయ్య. మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు. సాతూరి ప్రభాకర్.. మాజీ వార్డు సభ్యులు, కదారి రాజేందర్. సాతూరు సదానందం. గొర్రె సదానందం, మాజీ వార్డు సభ్యులు మద్య రాములు లక్ష్మణ్ వివిధ గ్రామాల అధ్యక్షులు మొదలగున వారు పాల్గొన్నారు

# టీజీ టెట్–2025 షెడ్యూల్ వచ్చేసింది

**తరువాయి భాగం**

30వరకు టెట్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. జూన్ 9 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచుతారు. జులై 22న టెట్ ఫలితాలు విడుదల చేయనున్నారు. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు (జూన్, డిసెంబర్) టెట్ పరీక్ష నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది.



# మాదగోని లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

**మునుగోడు విశాలభారతి:**

మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన నిజామాబాద్ SSR విద్యాసంస్థల అధినేత మాదగోని మారయ్య గౌడ్,మునుగోడు మండల నమస్తే తెలంగాణ విలేకరి మాదగోని బిక్షం గౌడ్ ల మాతృమూర్తి మాదగోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం రత్తిపల్లి గ్రామంలో మాధగోని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ మాజీ ఎంపీటీసీ పోలగోని సైదులు ఈద శరత్ బాబు మునుగోడు సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్ ప్రజా సేవకులు బోయ లింగస్వామి బి ఆర్ఎస్ నాయకులు బండారు శ్రీను జీడిమెట్ల జలంధర్ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జ్యోతిభా పూలేకి భారతరత్న ఇవ్వాలి

- **ఘనంగా 198వ జయంతి వేడుకలు**
- **పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ కాంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు**



**విశాలభారతి,ఎల్కతుర్తి**

భారత దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్త, బహుజన వర్గాల ఆశా కిరణం, మహాత్మా జ్యోతి భా పూలే 198వ, జయంతి వేడుకలు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కాంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హాజరై పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని అన్నారు. మహాత్ముల ఆశయాల నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమములో హుస్నాబాద్ పట్టణ ఎన్ హెచ్ అర్సీ మహిళా అధ్యక్షురాలు కోడూరి శ్రీదేవి, నియోజకవర్గ అధ్యక్షులు ఎనగందుల నవీన్, ఉప అధ్యక్షులు ఆషాడం శ్రీనివాస్, గడిపే సంపత్, ఎర్రవెల్లి ప్రశాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు







# యదేచ్ఛగా చెరువుల కబ్జా

- **అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు**
- **ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కాపాడాలి**
- **సిపిఎం పార్టీ డిమాండ్.**

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అనాజ్ పూర్ గ్రామంలో జీనియస్ డెవలప్మెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వేముల కత్వ చెరువు, ఇంద్రమ్మ సాగర్ చెరువులలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగా రోడ్లు వేస్తు ప్రజలను మభ్యపెట్టి తమ వ్యాపారాలను చేసుకొంటున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ పర్యావరణాన్ని రక్షించాలని చెరువు కత్వను, కబ్జాదార్ల నుండి రక్షించాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాటిని సందర్శించి, ఇరిగేషన్ అధికారులను, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను పిలిపించి అక్కడ జరుగుతున్నటువంటి పనులను నిలిపివేయించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ, జీనియస్ డెవలప్మెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, 300 ఎకరాల భూమిని చదును చేస్తూ అందులో విలాస్ నిర్మించాలని చూస్తున్నారు. ఈ డెవలప్మెంట్ పనులకి నాలా కన్వెన్షన్ గాని, హెచ్ఎండిఏ పర్మిషన్ గాని, మైనింగ్ మరియు ఇరిగేషన్ అధికారుల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా పెద్ద పెద్ద గుట్టల్ని బ్లాస్టింగ్ చేస్తూ , గ్రామస్తులకు పెద్ద పెద్ద ధ్వనులతో డిస్టప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ గ్రామానికి జీవన ఆధారమైన ఇందిరమ్మసాగర్, పైన ఉన్న వేముల కత్వా ను ఇప్పటికే ఒకపక్క ఫిలిం సిటీ యాజమాన్యం ఎఫ్టిఎల్ నుండి భారీ భారీ గోడ నిర్మించింది. ఇప్పుడు చదును చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లో గుట్టలను పగలదీసి పెద్ద పెద్ద రాళ్లతో చెరువులో పోసి నిబంధనలకు విరుద్ధంగా భారీ రోడ్డు వేస్తున్నారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, తెలిసింది కూడా ఏమి చేయకుండా, మామూళ్ల ఆశపడి, చెరువులను కుంటలని కబ్జాలు చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. ఈ వెంచర్ యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వ అండతో విచ్చలవిడిగా కబ్జాలు చేస్తున్నారని అటువైపు ఎవరైనా వస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని,అధికారులను సైతం బెదిరిస్తూ ప్రలోభాలకు గురి చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా ఎవరి నుంచి ఎటువంటి పర్మిషన్ లేకుండా డెవలప్మెంట్ చేస్తున్నారు. కావున అధికారులు స్పందించి ఎఫ్టిఎల్ బప్పర్ జోన్లో అక్రమంగా రోడ్డు వేస్తున్న వారిపై చర్యలు తీసుకొని వాటిని రక్షించాలని సిపిఎం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వర్గాల ముత్యాలు, కావలి జంగయ్య, గుండె శివకుమార్ ,మహేశ్వరం లింగస్వామి, పి శ్రీనివాస్ గ్రామ రైతులు, వెంకటేష్ మహేష్ బాల్రాజ్, ఐలయ్య, ప్రణయ్ అనాజ్ పూర్ గ్రామ స్థానిక రైతులు పాల్గొన్నారు.



# మనిషిని మహోన్నతుడిగా తీర్చిదే విద్య ఒక్కటే

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్,విశాలభారతి :

మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఎల్బీ నగర్ చౌరస్తా లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది పూలే.సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరికంటి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్,రాములు , స్వామి , యాదగిరి ,బిక్షపతి నక్క మహేష్. గుర్రం కోటేష్ . మేడి ప్రసాద్. నాగరాజ్. అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

ఉప్పల్, విశాలభారతి:



అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రామంత పూర్ డివిజన్ పరిధిలోని న్యూ గోకుల్ నగర్ లో అయ్యప్ప దేవాలయంలో విగ్రహ పునర్ణార్ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, పవన్ , శ్రీనివాస్ రెడ్డి కిషోర్ జాహాంగీర్ చంద్ పాష బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యతోనే ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారు

- మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,విశాలభారతి:



సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమం లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అని , ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చెప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని పేర్కొన్నారు. .జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం, ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం బి సి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి. రాంబాబు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వి.రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,బి సి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, కుల సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నందివనపర్తిలో డా. బిఆర్ అంబేద్కర్ జ్ఞాన సభ

- ముఖ్య అతిధిగా హాజరవనున్న సమత సైనిక్ దళ్ జాతీయ కన్వీనర్ దిగంబర్ కాంబ్లే
- అంబేద్కర్ వాదులంతా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- జై భీం యూత్ అధ్యక్షుడు మరాటి వివేక్ పిలుపు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

యాచారం మండలం నందివనపర్తిలోని జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 134 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మరియు యూత్ అసోసియేషన్ యొక్క సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని రేపు సాయంత్రం ఆరు గంటలకు డా.బిఆర్ అంబేద్కర్ జ్ఞాన సభను నిర్వహిస్తునట్లు జై భీం యూత్ అధ్యక్షుడు మరాటి వివేక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సమత సైనిక్ దళ్ జాతీయ కన్వీనర్ మార్షల్ దిగంబర్ కాంబ్లే ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరాలకు ఆయన యొక్క స్ఫూర్తిని తన జాతుల కొరకు తను చేసిన కృషిని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తరతరాలకు అందించే లక్ష్యంగా అంబేద్కర్ భావజాల వ్యాప్తికి అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలన్న ఉదేశ్యంతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూత్ అసోసియేషన్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి గాయకులు గోరటి రమేష్ మరియు కళాబృందం , మాల మహానాడు నాయకులు రానున్నారని చెప్పారు. ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు..



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్

విశాలభారతి,భీమదేవరపల్లి :

మండలంలోని కొత్తకొండ గ్రామంలో ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో రైతాంగం కష్టపడి పండించిన గంటలకు ఐకెపి సెంటర్లు అందుబాటులో ఉండడం వలన దళారీ వ్యవస్థ తగ్గిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దయానంద్, సదానందం సీసీ, సుమలత ఏఈఓ, తిరుపతమ్మ, సంగం స్వరూప, సోని, బుజ్జి, తార తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సభకు లక్షలాదిగా తరలిరండి

- రజితోత్సవ సభ సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల
- మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్

విశాలభారతి,ఎల్కతుర్తి:

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశానిర్దేశం చేయనున్నారని ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27న జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.



# మన్సూరాబాద్ నుండి పాత పోచంపల్లి రోడ్డును పునాభివృద్ధి సహకరించండి

- ఎంపీ ఈటల రాజేందర్ కేంద్రమంత్రికి వినతి
- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి.

ఎల్బీనగర్ విశాలభారతి :

మన్సూరాబాద్ పాత పోచంపల్లి రోడ్డును పునఃఅభివృద్ధి చేయాలని డిల్లీలో కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు భూపేంద్ర యాదవ్ ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కలసి వినతిపత్రం అందజేశారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లో లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించడానికి డీపీర్( డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) నివేదికను ఇవ్వాలని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ లేఖను రాయడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణకు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని, కేంద్ర ప్రభుత్వానికి కనీసం లేఖ కూడా రాయలేదని గుర్తు చేశారు. క్రిడా & అటవీశాఖ సంబంధించిన ప్రహరి గోడలను తీసేసి, రోడ్డు అభివృద్ధికి కావలసిన స్థలాన్ని కేటాయించే విధంగా అధికారులను సమన్వయం చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గౌరెల్లి ఔటర్ రింగ్ రోడ్ కు కనెక్ట్ అయ్యే విధంగా రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతే మన్సూరాబాద్ పరిసర ప్రాంత 60 కాలనీలకు డిస్టెన్స్ తగ్గి, ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తవని తెలిపారు.ఈ పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరించడానికి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విషయానికి సంబంధించి ఢిల్లీ నుండి ఎల్బీనగర్ వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తున్నందుకు కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# 'చలో వరంగల్ '..

- వాల్ రైటింగ్ ప్రారంభించిన ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి

ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో చేపడుతున్న వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని ఆ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. నియోజకవరంలోని జిన్నారం మండలంలో నిర్వహిస్తున్న "చలో వరంగల్" వాల్ రైటింగ్ ను ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తయి 25వ సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా 27న నిర్వహించే భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, నాయకులు వెంకటేశం గౌడ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ సభను విజయవంతం చేయాలి

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు,విశాలభారతి:

ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు . శుక్రవారం సత్య ఫంక్షన్ హాల్ లో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రోజున అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగుర వేయాలని కోరారు. 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభ వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని దేశా నిర్దేశం చేశారు అనంతరం పార్టీ డైరీ ఆవిష్కరణ చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, సీనియర్ నాయకులు మారగొని అంజయ్య మధునబోయిన పరమేష్ పోలగోని సైదులు ఈద శరత్ బాబు జంగిలి సాంబయ్య బొజ్జ శ్రీను గజ్జల బాలరాజు నన్నూరి భూపతిరెడ్డి పానుగంటి నరసింహ పూల వెంకన్న ఎల్లంకి యాదగిరి బొడ్డు నరసింహ ఎడవెల్లి సురేష్ కుమార్ మునుగోడు మండల సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్ జీడిమెట్ల జలంధర్ గుర్రాల సురేష్ బండారు శ్రీను మందుల లక్ష్మణ్ వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
12.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

6

GENERAL NEWS



కొడకండ్ల, విశాలభారతి:
కొడకండ్ల బస్టాండ్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని వాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వాజేడు మండల అభివృద్ధికి సహకరించండి

- రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటిని కలిసిన వాజేడు కాంగ్రెస్ నాయకులు

వాజేడు, విశాలభారతి:
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు పినపాక నియోజకవర్గం లో కలసి వాజేడు మండల అభివృద్ధికి సహకరించాలి. అంటూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. వాజేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాల శిధిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని దానిని వెంటనే కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల వాజేడు నుండి ములుగు వెంకటాపూర్ మండలానికి తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆ కళాశాల తరలింపును నిలుపుదల చేసి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఈ ప్రాంతంలోనే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు అదేవిధంగా వాజేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల పరిషత్ కార్యాలయాన్ని ఇక్కడి ఆఫీసర్స్ వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండల పరిషత్ కార్యాలయాన్ని మండల కేంద్రంలోని నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరుతూ వాజేడు కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాకర్లపూడి కళ్యాణ్ వాజేడు సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, వేణు,గొడుగులూరు మోహన్ రావు తల్లడి నాన్నబాబు చెన్నం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిభ ఉంటే జాబ్స్ కి కొదవలేదు

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి
- ఘనంగా ఎంబీఏ బ్లీచ్ క్రిగ్

విశాలభారతి,ఓయూ:
నేటి సమాజంలో ప్రతిభ విషయ పరిజ్ఞానం, సబ్జెక్టు ఉంటే జాబ్స్ కు కొదవ లేదని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి అన్నారు.శుక్రవారం ఓయూ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల బ్లీచ్ క్రిగ్ (బిజినెస్ యుద్ధ యంత్రం) కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసంగించారు.టెక్నాలజీ ప్రపంచంలో ఉన్నదానిని ఉపయోగించుకొని ముందుకు సాగాలన్నారు. ఓయూ ఎంబీఏ విభాగంలో 60 కి 50 మంది ఉద్యోగాలు సాధించడం హర్షణీయం అన్నారు.ఈ విభాగంలో ఉపాధి కల్పించే కోర్సులు నిర్వహించడాన్ని ప్రశంసించారు. ఇదే విభాగంలో పలువురు విద్యార్థులు సంవత్సరానికి రూ 16 లక్షల ఫ్యాకేజీ పొందటం ఇక్కడి ఎంబీఏ విద్యా విధానం కి నిదర్శనం అన్నారు. విద్యార్థులు జాబ్స్ ఇచ్చే లీడర్స్ గా, బిజినెస్ ఐకాన్స్ గా, కృషి చేయాలని అంతటి స్థాయికి ఎదగలన్నారు. ఇక్కడి ఎంబీఏ విభాగం 3 డిమాండ్ ఉన్న కోర్సులు నిర్వహించటము హర్షణీయం అన్నారు.నేడు టూరిజం, ట్రావెల్స్ పై 40 దేశాలు ఆధారపడి జీవిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఓయూ వీసీ ప్రొ. యం.కుమార్ మాట్లాడుతూ. ఎం బిఏ విద్యార్థులు 16 లక్షలు కాకుండా రానున్న రోజుల్లో రూ 20 లక్షల ఫ్యాకేజీ తీసుకునే స్థాయికి ఎదగాలని కోరారు.ఎడారిలో ఉన్న ఇసుక ను విక్రయించ గల దిట్ట బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థులు అన్నారు. కార్యక్రమంలో విభాగం హెడ్ ప్రొ. వై.జహంగీర్ మాట్లాడుతూ. విభాగం ఉన్నతిని ,ఇక్కడి అందిస్తున్న విద్యా విధానం, వివరించారు. ఈ కార్యక్రమంలో 700 మంది వివిధ ఎంబీఏ కళాశాలాల విద్యార్థులు పాల్గొన్నరాని చెప్పారు. కార్యక్రమంలో బిజినెస్ క్వీజ్, బెస్ట్ మేనేజర్, ఎంటర్ ప్రైనర్, లాంటి పోటీలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వీసీ ప్రొ. సత్యనారాయణ, పూర్వ విద్యార్థి డా.నాగయ్య, ప్రిన్సిపాల్ ప్రొ. శేఖర్, జ్యోత్స్నా, హెడ్ ప్రొ. జహంగీర్, డా.వి.సమున్నత, డా.శ్రీరాములు, ప్రొ.స్మిత సాంబ్రాణి, డా.విద్యా సాగర్, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జాతర పోస్టర్ విడుదల

మద్దూర్ ,విశాలభారతి:
మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి మద్దూర్ మండలంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. సామాజిక సమానత్వం మహిళ అభ్యున్నతి, ప్రతి ఒక్కరు చదువు, వంటి మహోతర సంస్కరణలకు 175 ఏళ్ల కిందటే బీజం వేసి తన జీవితం మొత్తం పోరాడిన మార్గదర్శి దిక్సూచి ఆదర్శనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు అదేవిధంగా నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ మూడవ జాతర పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పూలే అంబేద్కర్ సంఘ నాయకులు. దుబాయ్ కృష్ణ ,కొత్తపల్లి మండల అధ్యక్షులు నరేష్ , ఉపాధ్యక్షులు ప్రవీణ్ , కార్యనిర్వాహన అధ్యక్షుడు ఖాజీపురం భీమ్ రాజ్ రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ దొరపల్లి పోన్నయ్య గారు, ఖాజీపురం కృష్ణ , మ్యాతరి కృష్ణయ్య , కొత్తపల్లి తాండ తులసి రామ్ నాయక్ , రేణువట్ల మోహన్ ,దూరపల్లి దొరప్ప ప్రభాకర్ వెంకట్ నాగిరెడ్డిపల్లి. ముఖ్య అతిథులు. చిన్నయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్.

సూర్యాపేట, విశాలభారతి:
మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. సామాన్యుడిగా మొదలై.. సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడన్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని తెలిపారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కరీముల్లా జావిద్ బేగ్,బద్దం విష్ణు (నాని),కుంభం రాజేందర్, నాగుల వాసు, సిరివెళ్ల శబరినాథ్,దివ్య, మాదంశెట్టి సందీప్, పిడమర్తి శంకర్, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిబాపులే 198వ జయంతి వేడుకలు

విశాలభారతి,భీమదేవరపల్లి :
మహాత్మా జ్యోతిబాపులే 198 వ, జయంతి వేడుకలను ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు మాట్లాడుతూ, మహిళాభ్యున్నతి కోసం బడుగు, బలహీన వర్గాలైన బహుజనుల ఆర్థిక అభివృద్ధి, ఈ దేశంలో ప్రజలకు మూఢ నమ్మకాలపై ఉన్న అపోహలు, దళిత సమాజం పట్ల అంటరానితనం నిర్మూలన, పేద నిమ్న జాతి వర్గాల మహిళల విద్యా, హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన,గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపులే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల చైర్మన్ ద్యగల సారయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, డా. ఎదులపురం తిరుపతి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మండల సురేందర్, ఆదరి రవీందర్, రేణికుంట్ల బిక్షపతి, కండే సుధాకర్, అంబాల చక్రపాణి, మాట్ల వెంకటస్వామి, పోగుల శ్రీకాంత్, గజ్జల సురేష్, మీసం మహేష్, మాడుగుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగులకు వరం

- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు



అడవిదేవులపల్లి, విశాలభారతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతీ యువకులకు వరం లాంటిదని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం పనిచేయలేదు,తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, అలాగే రైతు రుణమాఫీ, రైతుబంధు, రేషన్ కార్డు గల అర్హులందరికీ సన్నబియ్యం, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి కూడా ప్రభుత్వం చేసి చూపిస్తుందని అన్నారు. ఏప్రిల్ 5న ముగించాల్సిన ఈ పథకాన్ని ప్రభుత్వం అన్ని వర్గాల యువతీ, యువకులకు మరో అవకాశం ఇచ్చిందని,ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల కోసం ఈ పథకం దరఖాస్తులు చేసుకుని సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

* ఏపిఎం దేవానంద్

విశాలభారతి,భీమదేవరపల్లి:
భీమదేవరపల్లి మండలంలోని వంగర, కొత్తకొండ గ్రామంలో శుక్రవారం ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏపిఎం దేవానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని అరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోవద్దని సూచించారు. . ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/రూ.లు, బి గ్రేడ్ ధాన్యానికి 2300/మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి కింటాకు 500 రూ.లు చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమలత, సిసి సదానందం, కోతి తిరుపతమ్మ, మాసవేని స్వరూప, కంకల బుజ్జి, ఐకేపీ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# బౌద్ధ నగర్ లో స్వచ్ఛభారత్

- కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు

సికింద్రాబాద్, విశాలాభారతి:
సికింద్రాబాద్ అసెంబ్లీ బౌద్ధ నగర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ్ భారత్ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమం లో కంటెస్టెడ్ కార్పోరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్, హన్మాంతు ముదిరాజ్, కొమ్రయ్య, సత్యనారాయణ, రాజ్ కుమార్ నేత , అశోక్ , నాగరాణి , మమత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ..... స్వచ్ఛభారత్ లో అందరూ భాగస్వాములు కావాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సమాజానికి మేలు చేయాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి ఊరు ప్రతి వాడ ప్రతి బస్తీ నందు స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా చర్యలు తీసుకున్నారని స్వచ్ఛభారత్తులు అందరూ పాల్గొని అందరి ఆరోగ్యాన్ని కాపాడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ హనుమంతు ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.



జమ్మిగడ్డ జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలలో భాగంగా జమ్మిగడ్డ బి.జె.ఆర్ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో జ్ఞానమాల టీం సభ్యులు.నర్సింహ్మా చారి, రవి నాయక్,కే.శ్రీనివాస్,అనిల్ కుమార్, వెంకటయ్య, జాషువా రాములు, నాగేష్, మెకానిక్ కొండల్, వి.బి.ఆచార్యులు, ఎం.శ్రీనివాస్, బాల నరసింహ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
12.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలి

తొర్రూరు, విశాలభారతి:

అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు.శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాట యోధుడు, న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకుడు పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి కార్యక్రమం తొర్రూరు మండలంలోని మాటేడు గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ. శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో పైలా వాసుదేవరావు కీలకంగా వ్యవహరించారని, ఎర్ర జెండా తోనే ఈ దేశానికి విముక్తి లభిస్తుందని నమ్మిన వ్యక్తుల్లో ఆయన ఒకరని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపు సాయిలు, వెంకటయ్య, వీరమల్లు, సరిత, లక్ష్మీ, వెంకటమ్మ, శ్రీ లక్ష్మీ, శ్రీను, యాకన్న పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, విశాలాభారతి:

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని.రైతులు ఆరుగాల కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించాలనే సంకల్పతో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 23 20, బి గ్రేడ్ ధాన్యానికి 2300, మద్దతు ధర ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాంబాబు, సి సి గాదరి రామయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ రావు, మండల ఓబీసీఎల్ అధ్యక్షుడు రుద్ర రామచంద్రు, సింగల్ విండో డైరెక్టర్ యనగందుల రామచంద్రు, గ్రామ శాఖ అధ్యక్షుడు బోర జలంధర్,మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్యం, మాజీ సర్పంచ్ జక్కుల లింగయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వీరబోయిన అంజి, పోలేపాక యల్లయ్య గుండగని మురళి, పంజలా హరీష్,కాంగ్రెస్ నాయకులు తీగల శ్రీనివాస్, గుండగని సుధాకర్, అనంతుల అనిల్, వీరబోయిన నవీన్ మహిళలు రైతులు పాల్గొన్నారు.



## భూదానం చేసిన రమేష్ కు అభినందనలు

నర్సింహులుపేట, విశాలభారతి:

మండలంలోని అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధి నందు ఎర్రకుంట తండా నందు గల అంగన్వాడి కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణం కోసం మరియు తమ గ్రామ అభివృద్ధిలో భాగంగా తన వంతు సహాయంగా బంజారా రోడ్డుకు గల భూమి నుండి రెండుగుంటల భూమిని భానోత్ రమేష్ తండ్రి భూంల భూదానం చేయడం జరిగింది. ఇందుకు గాను భూదాత రమేష్ కు తండా , గ్రామ పెద్దలు , భూఖ్య నాగేష్, సోనియా, శక్రు, లచ్చు, జగన్, హచ్చు, జామ్లు, మల్సూర్, రెడ్డి, మరియు స్థానిక గ్రామస్తులు , అంగన్వాడీ టీచర్ సుగుణ, అయా కమల, తదితరులు స్థానికులు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

తొర్రూరు, విశాలభారతి:

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవితాంతం సామూహిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ శక్తులను విశ్లేషించడంలో అవిశ్రాంతగా కృషిచేసి పోరాటం చేశారని అన్నారు. స్త్రీ పురుష సమానత్వం కోసం కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు గుండాల నరసయ్య,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్, బచ్చలి లక్ష్మణ్, కిషన్ యాదవ్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, కుశాల్, హేమంత్ నాయక్, చంటి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో కిన్నెర యాకయ్య

నర్సింహులపేట, విశాలభారతి:



మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్య పాల్గొని మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా మెజారిటీ ప్రజలైన శూద్రులకు అక్షర జ్ఞానాన్ని దూరం చేసిన మనుస్మృతి పై తిరుగుబాటు చేసిన మహా యోధుడు సామాజిక విప్లవ స్ఫూర్తి శిఖరం జ్యోతిబాపూలే పూలే దంపతుల వల్లే దేశంలో మెజారిటీ ప్రజలకు విజ్ఞాన దారులు ఏర్పడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్, జాటోత్ సురేష్, రమేష్, సైదులు, తదితరులు స్థానికులు పాల్గొన్నారు.





## సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

పటాన్ చెరు,విశాలభారతి

మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి నీలం మధు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్ లైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మహనీయుల జీవితాలు ఆదర్శ ప్రాయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సొంత నిధులతో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు

పటాన్ చెరు,విశాలభారతి

సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, మహిళల విద్య కోసం విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భవిష్యత్తు తరాలకు వారి ఆశయాలను అందించాలన్న సమన్నత లక్ష్యంతో సొంత నిధులచే పటాన్ చెరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..18వ శతాబ్దంలో సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలో మహిళా విద్యకు బాధ్యురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. వారి ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, కొమరగూడెం వెంకటేష్, నరసింహారెడ్డి, రుద్రారం శంకర్, పృథ్వీరాజ్, అశోక్, ప్రకాష్ రావు, నర్రా బిక్షపతి, శంకర్, కుమార్, నీవర్తిదేవ్, చంద్రశేఖర్, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్ చెరు,విశాలభారతి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వడ్ల పైన క్వింటాలుకు 2320 రూపాయలు తోపాటు అదనంగా 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెలిమెల పిఎసిఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పేద వర్గాలకు సమాన అవకాశాలు దక్కడమే జ్యోతిరావు పూలేకి నిజమైన నివాళి

- జ్యోతిరావు పూలే లాంటి వారి స్ఫూర్తితోనే కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ పోరాటం
- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్.

ఎల్బీనగర్, విశాలభారతి:



దేశంలోని 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, విద్యా, ఉద్యోగ తదితర అన్ని రంగాలలో సమాన అవకాశాలు లభించినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కొత్తపేటలోని బీజేఆర్ భవన్ లో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు, బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సాగించిన పోరాటం చాలా గొప్పది అన్నారు. జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలలో అవకాశాలు లభించాలని బ్రిటిష్ పాలన కాలంలోనే పోరాటం చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు.ఆయన చూపిన ఆదర్శ మార్గంలోనే రాహుల్ గాంధీ కూడా దేశంలో కులగణన జరగాలని, 90 శాతం ఉన్న పేద వర్గాలకు సంపదలలో సమాన వాటా లభించాలన్న లక్ష్యంతో పోరాటం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ సూచన మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. పేదల ఆస్తులైన ప్రభుత్వ భూములను రాయితీల రూపంలో కార్పొరేట్ సంస్థలు పొందుతున్నందున, ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్స్ కల్పించాలని యూపీఏ హాయంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణలో దోపిడీ పాలన సాగించిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సినిమా హీరో జైహింద్ గౌడ్, పవన్ సాయి హాస్పిటల్ ఎండి ఆలేటి శ్రీనివాస్ గౌడ్,చామకూర రాజు,దాము మహేందర్ యాదవ్, రఘురాం నేత, జనార్ధన్, ఉపేంద్ర యాదవ్, బోయపల్లి లింగస్వామి గౌడ్, కె.వి గౌడ్ , నకరికంటి శ్రీనివాస్ గౌడ్, పాశం అశోక్ కుమార్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## వీరమల్లు శర వేగంగా అంచనాలు మించేలా!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న `హరిహరవీరమల్లు` మే 9న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. పవన్ కళ్యాణ్ ఇంకా నాలుగు రోజులు డేట్లు ఇవ్వాల్సి ఉండగా ఇంతలో పీకే కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్లో అగ్ని ప్రమాదానికి గురవ్వడంతో? డేట్లు ఇవ్వడం సాధ్యమవుతుందా? లేదా? అన్న దానిపై మళ్లీ నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్స్ తో మేకర్స్ ముందుకొచ్చారు. ఈ సినిమాకు సంబంధించి రీ-రికార్డింగ్, డబ్బింగ్ , వీఎఫ్ ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు.` చివరి దశ నిర్మాణం అన్ని విధాలుగా పూర్తవుతోంది. ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో అందంగా చెక్కుతున్నారు. సినిమాలో విజువల్స్, పాటలు, ఎలివేషన్ సన్నివేశాలు ప్రేక్షకుల అంచనాలను మించి ఉంటాయన్నారు. కథలో బలమైన ఎమోషన్, యాక్షన్ సన్నివేశాలు కొత్త అనుభూతిని పంచుతాయన్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ ప్రాణం పెట్టి పనిచేస్తున్నాడు. గత ఏడు నెలలుగా అవిశ్రాంతంగా పని చేస్తున్నారాయన. ఎడిటింగ్, విఎఫ్ ఎక్స్ సహా అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. అలాగే సినిమా పాన్ ఇండియాలో వరల్డ్ వైడ్ భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నట్లు మరోసారి కన్ఫమ్ చేసారు. దీంతో రిలీజ్ విషయంలో సందేహాలు తొలగిపోయాయి. ప్రకటించినట్లుగానే మే 9న రిలీజ్ పక్కా అని తేలిపోయింది. అయితే పవన్ పై చిత్రీకరించాల్సిన నాలుగు రోజుల షూటింగ్ కి సంబంధించి క్లారిటీ రావాల్సి ఉంది. ఆయన సింగపూర్ నుంచి తిరిగి రాగానే డేట్లు ఇచ్చే అవకాశం ఉంది.



## ఎటూ తేల్చుకోలేకపోతున్న ఐశ్వర్య

సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది. త్వరలోనే ఐశ్వర్య తన తెలుగు సినిమాను ప్రకటించే అవకాశముంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.